18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,13 నవంబర్ 2024





# ఏజెన్సీలో ఉద్యానవన పంటలు అభివృద్ధి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ద్వారా ఉద్యానవన పంటలు అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక హెచ్ఎంటీసీ ఫారంలో జీడి మామిడి మొక్కల అంట్లు, మామిడి మొక్కల అంట్లు, జాఫ్రా మొక్కల ఆంట్లు ఏర్పాటు చేయుటకు ప్రాజెక్ట్ అధికారి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఏడు మండలాలలో గిరిజన రైతులు ఉద్యానవన పంటలు వేసుకునే విధంగా సబ్సిడీపై 2024-2025 సంవత్సరానికి సుమారు 30 వేల ఉద్యానవన పంటలకు సంబంధించి మొక్కల అంట్లు గిరిజనులకు సరఫరా చేసే విధంగా అంట్లు కట్టాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. వచ్చే సంవత్సరం సుమారు 50వేల ఉద్యానవన పంటలు మొక్కలు అంట్లు కట్టే విధంగా ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మారేడుమిల్లి గ్రామంలో మళ్లీ ఉద్యానవన పంటల మొక్కల నర్సరీ, అదేవిధంగా రబ్బరు మొక్కల అంట్లు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు ఉద్యానవన పంటల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి కె.చిట్టిబాబు, సబ్ అసిస్టెంట్ లు భీమన్న, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమాల అబ్కారీ అధికారులు..!

## అన్నవరం సత్యదేవుని చెంత బెండపూడి దాబాల్లో మద్యం సిట్టింగులు

- రాయుడు దాబాలో మద్యం జాతర!
- ఎక్కడెక్కడినుంచో వస్తున్న భక్తులకు తీవ్ర ఇబ్బందులు
- అబ్కారీ సిఐకి దండిగా మామూళ్ళు..!.. పోలీసుల పనితీరుపై భక్తులు విమర్శలు
- దాబాల్లో నిత్యం మందుబాబుల గొడవలే
- వ్యాపారం వృద్ధి కోసం మద్యపానానికి అనుమతిస్తున్న నిర్వాహకులు
- ఎక్సైజ్ సూపరింటెండెంట్, - పెద్దాపురం డిఎస్పీ చర్యలు తీసుకోవాలని భక్తులు వినతి

ఎక్సైజ్ శాఖ అధికారులు అడ్డగోలుగా అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారు. అన్నవరం సత్య దేవుని సన్నిధి ఓ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం. పవిత్ర కార్తీకమాసంలో అన్నవరం సత్యదేవుని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులు అన్నవరం గ్రామం ఆనుకుని బెండపూడి గ్రామంలో ఉన్న దాబాలలో నిత్యం మద్యం సేవించే మందు బాబులతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. జాతీయ రహదారిని ఆనుకొని తొండంగి మండలం బెండపూడి గ్రామం, అన్నవరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గం లో ఏర్పాటు చేసిన రాయుడు దాబాలో మద్యం జాతర జరుగుతుంది. రాత్రి 11 గంటల వరకు మద్యం తాగుతూ మందుబాబులు చేస్తున్న అలజడి అంతా ఇంతా కాదట. రాయుడు దాబాలో మద్యం అమ్మకాలు, మద్యపానం యథేచ్ఛగా సాగుతు న్నాయి. ముఖ్యంగా ఈ దాబాలు 24 గంటలూ తెరిచే వుండటంతో ఎటిఎంలుగా (ఎనీట్కెం మందు) మారాయి అంటున్నారు. ఇక్కడే ఉన్న అనేక దాబా హెూటళ్ళలో యథేచ్ఛగా సిట్టింగులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం భోజన సదుపాయా లు మాత్రమే కల్పించాల్సిన దాబా హెూటళ్ళు మద్యం సిట్టింగులు చేస్తున్నారు. మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిపై చర్యలు తీసుకో వాల్సిన తుని ఎక్సైజ్ సిఐ, తొండంగి ఎస్సైలు మామూలుగా తీసుకో వడంతో మూడు పెగ్గులు - ఆరు గ్లాసులుగా బెండపూడి డాబాలు వర్ధిల్లుతున్నాయి. బెండపూడి గ్రామంలో పది దాబా హెూటళ్లు ఉండగా అన్ని బార్ల మాదిరిగానే మద్యం సిట్టింగులు ఏర్పాటు చేస్తున్నారట. కార్తీకమాసం పుణ్యమాసం లక్షలాదిమంది భక్తులు సత్యదేవుని దర్శించి తరిస్తారు. ఈ దాబాల్లో భోజనాల కోసం భక్తులు ఆగుతుంటే మందు బాబుల వీరంగంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెండపూడి గ్రామం దాబా హెూటళ్ళలో మద్యం సరఫరా, మద్యపానం అందిస్తుం డటం, వారికి ఎక్సైజ్, పోలీసుశాఖలు మామూళ్ళుగా సహకరించడంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

- మిగతా 2 లో..

# సీఎం చంద్రబాబుతో కలిసి పనిచేయడం నా అదృష్టం

- నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ సీఎం
- మీటనొక్కడమే పరిపాలన కాదు
- వర్క్‌షాప్‌లో చాలా విషయాలు నేర్చుకున్నాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** ఆంధ్ర రాష్ట్ర రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో సుస్పష్టంగా కని పించిందని, కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024-25 బడ్జెట్‌పట్ల అన్నివర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేశారని సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి 'జై' కొడుతున్నారని, ఇది మంచి శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని మేధావులు విశ్లేషిస్తున్నారని, సామాన్య, మధ్యతరగతి ప్రజలనుంచి,విద్యావంతుల వరకు బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు."నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కోకుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడిగా ముందుకుఅడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, అవకాశాల కల్పన, సంపద సృష్టి, మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగాఉన్నాయని,ఈవనరులను,రాష్ట్రానికి వచ్చే పెట్టు బడులను, అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావితరాల కు ఒక స్వర్ణయుగమే అని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత



ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభానికి ఇది తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు అన్నారు. గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్పఅభివృద్ధివైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. లోప భూయిష్ట ఎక్సైజ్, ఇసుక విధానాలు, సహజ వనరుల దోపిడీ, అరాచక కార్యక్రమాలుతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు దారి మళ్లించి రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని గణనీయంగా తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల నిధులు సైతం దారి మళ్ళించి, ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారు అన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల నిధులుదారి మళ్ళించివారి పురోభివృద్ధికి ఆటంకం తొలగించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాదును తీర్చిదిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు. అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతిలో ఐదు కోట్ల ఆంధ్రుల కలల సౌధం, రాజధాని అమరావతిని తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు. విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. అలాగే పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు. 2024 -25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీగా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు. గ్రేట్ విజనరీ, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ.39 వేల కోట్లు కేటాయించి బీసీల పట్ల సీఎం కున్న ప్రేమను చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపు దిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీ కు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణఅందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమనిమంత్రిసుభాష్ వ్యాఖ్యానించారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనయే ధ్యేయంగా సాగుతున్న కృషిలో భాగంగా రూ.65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, టాటా స్టీల్ సంస్థ 1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం కూడా శుభపరిణామం అన్నారు. ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి సుభాష్ ప్రజలను కోరారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికలు

- ఆర్ట్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రం పరిశీలన
- జిల్లా వ్యాప్తంగా 20 పోలింగు కేంద్రాలు ఏర్పాటు
- డిసెంబర్ 4వ తేదీ పోలింగు మెటీరియల్ పంపిణీ
- సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జిల్లా రెవిన్యూ అధికారి నియామకం
- డిసెంబర్ 5వ తేది ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ పోలింగు - కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పోలింగు కేంద్రాలకు మెటీరియల్ తరలించేందుకు నగరంలో అర్ట్స్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. మంగళవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల, ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల ను డి ఆర్ వో, ఆర్ డి వో లతో కలిసి కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, జిల్లా పరిధిలో మొత్తం 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చెయ్యగా : ప్రతి మండలం ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో రెండు పోలింగు కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్, ఎన్నికల సిబ్బంది స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి డిసెంబర్ 4 వ తేదీన బయలుదేరి వారికీ కేటాయించిన పొలింగ్ కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.కలెక్టరు వెంట డిఆర్వోటి. శ్రీరామచం ద్రమూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం ప్రవేశపెడతామని ప్రజలను మభ్యపెట్టింది ఈ ప్రభుత్వం

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఉచిత ఇసుక విధానం ప్రవేశపెడతామని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలలో గెలిచిన అనంతరం కూటమి ప్రభుత్వం ఇసుక రాంపులలో వసూళ్లు మొదలుపెట్టిందని కొవ్వూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక కొవ్వూరు వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంతైతే అమౌంట్ వస్తుందో అంత అమౌంట్ ప్రభుత్వానికి చెల్లించేవారు అన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక ద్వారా వచ్చిన అమౌంట్ మొత్తం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులకు వెళుతుందని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం నుంచి రోజుకి సుమారు 20,000 టన్నుల ఇసుకను తీయవలసి ఉండగా ఈ ప్రభుత్వంలో మూడు వేల నుండి నాలుగు వేల టన్నుల తవ్వకాలు జరిపి ఇసుక కొరతను చూపించి ఎక్కువ మోతాదులో నగదు వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంలో అక్రమంగా ఇసుకను తరలించడమే కాకుండా ఎమ్మెల్యేలకు, నాయకులకు లంచాలు ఇవ్వాలంటూ తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేస్తున్నారని దీనికి సంబంధించిన ఆడియో గత రెండు రోజులుగా హల్చల్ చేస్తుందని తలారి వెంకట్రావు అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలన దాచుకో దోచుకో అనే విధంగా ఉందని విమర్శించారు. ఉచిత ఇసుక విధానం అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి కందుల దుర్గేష్ చెబుతున్న స్థానిక నాయకులు దాన్ని పట్టించుకోకుండా ఇసుక దందాకు దిగుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు నగలపాటి శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కంటమణి రమేష్ బాబు,నయకులు చిట్టూరి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవార్కి వెండి వడ్డాణం బహుకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంనకు అమ్మవారి శ్రీ ఉత్సవమూర్తికి అలంకరణకు గాను పెద్దాపురం పట్టణ వాస్తవ్యులు గేదెల వీరవెంకట సూర్యకిరణ్, నిహారిక దంపతులు వెండి వడ్డాణం బహుకరించారని, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా వీరవెంకట సూర్యకిరణ్, నిహారిక దంపతులుకు ఆసాదులు, అర్చక స్వాములచే ఆశీర్వచనం అందజేసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

తూర్పుగోదావరి

బుధవారం,
13 నవంబర్ 2024



# ఇతర కార్యకలాపాలను కేటాయించవద్దు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎఎన్ఎం జాబ్ చార్ట్‌లో పేర్కొనబడినవి కాకుండా ఇతర కార్యకలాపాలను కేటాయించవద్దని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలు కొరకు మరియు ఎఎన్ఎం యొక్క అత్యవసర విధులు మరియు వారి యొక్క జాబ్ చార్ట్‌లో ఉన్న పనులు చేసుకునే వెసులుబాటు కల్పించాలి అని ఏపిఎన్‌జిజివో సభ్యులు కోరారు. ఈమేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ని కలిసి వినతిపత్రం అందజేశారుఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పి.ఎన్.జి.జి.ఓ. సంఘా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, కరప యూనిట్ అధ్యక్షులు బి.రవి మరియు మహిళ విభాగం చైర్ పర్సన్ బి.సుజాత పాల్గొన్నారు.

# శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం ప్రారంభం



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంనందు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి, దేవస్థాన ఛైర్మన్ చింతకాయల బ్రహ్మాజీలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రతీ ఆదివారం ఈ అన్నదాన కార్యక్రమం జరిగేదని, అప్పట్లో కరోనా కారణంగా తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని, మరల ఈ కార్యక్రమం 15వ తేది పౌర్ణమి శుక్రవారం రోజున ప్రారంభించడం జరుగుతుందని, తదుపరి 17వ తేది ఆదివారం నుండి ప్రతీ ఆదివారం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగునని వారు తెలిపారు.

# మాదిగను సగౌరవంగా మాదిగని చెప్పుకునేలా చేసింది మందకృష్ణ మాదిగ

**– ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మాదిగలు సగౌరవంగా మా కులం మాదిగ అని ధైర్యంగా చెప్పుకొనేలా చేసింది ఎం ఆర్ పి ఎస్అధ్యక్షులు మందకృష్ణ మాదిగని ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. మండలం లోని రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఎంఆర్పిఎస్ జిల్లా స్థాయి కార్య వర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్యఅతిథిగా ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 నుండి ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పని చేస్తూ అన్ని గ్రామాల్లో మాదిగలను ఏకం చేయడం జరిగిందన్నారు. ఎస్సీలు అంటే మాలలే కాదు మాదిగలు కూడా ఉన్నారని సమాజానికి గొంతు విప్పి చెప్పిన వ్యక్తి కృష్ణ మాదిగ అన్నారు. కృష్ణ మాదిగ సమాజంలో అన్ని కులాలకు, వర్గాలకు న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆనాడు సీఎంరాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి చంద్రబాబు వరకు సంక్షేమ పథకాలు అమలు చేసి దివ్యాంగులకు ప్రతి నెలరూ 6000 పింఛన్ ఇస్తున్నారంటే అది మందకృష్ణ మాదిగ కృష్ణ అన్న అని చాటి చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశం మొత్తం మాదిగలు ఉన్నారని పోరాటం చేసి గుర్తింపు తెచ్చిన వ్యక్తి మందకృష్ణ మాదిగఅని ఈరోజు మన వేదిక మీద ప్రధాని నరేంద్ర మోడీ కూర్చుని మాట్లాడేలా చేసింది కృష్ణ అన్న నీతి నిజాయితీ అని వివరించారు. అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా నడుచుకొని సేవ చేస్తున్న వ్యక్తి కృష్ణ అన్నని ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల మందకృష్ణ పోరాటంలో మాదిగ కులాలకు 100 సంవత్సరాల భవిష్యత్ రాబోతుందని సుబ్బారావు మాదిగ అన్నారు. ఏజెన్సీలో మాదిగలు ఓటర్లుగా ఉన్నారే తప్ప తల రాతలు మారిన దాకలాలు లేవన్నారు. సమాజంలో ఎవరైనా చనిపోతే గొయ్యి తవ్వడానికి డప్పు కొట్టడానికి ఉన్నామే తప్ప అభివృద్ధి లేదని ఆవేదనం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు రాష్ట్ర మాదిగలు కూటమికి మద్దతుగా నిలిచామన్నారు. ఈనాడు మాదిగలు పార్టీల కతే తంగా ఎంఆర్పిఎస్ జెండా నీడలోపోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాలన్నారు. ఏజెన్సీలో మాదిగలు చాలా ఇబ్బందులకు గురువుతున్నారు అన్నారు.మందకృష్ణ మాదిగ అన్న 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ జాతికి అందించే దిశగా అడుగులు వేసి ముందుకు సాగుతున్నారన్నారు.



ఈ సమావేశానికి ముఖ్యతిగా విచ్చేసిన టిడిపి నాయకులు గొల్లపూడి పెద్దిరాజుమాట్లాడుతూ అనాది కాలం నుండి ఏజెన్సీలో నివసిస్తున్నమాదిగలు ధీనస్థితిలో ఉన్నారని మాదిగ లంతా ఏకత్రాటిపై ఉండి పోరాటం చేయాలనిఏజెన్సీలో గిరిజనులతో సంబంధం లేకుండా మాదిగల మనుగడకు ప్రత్యేక జీవోను ప్రవేశ పెట్టి ప్రభుత్వం ఆదుకోవాలని పెద్ది రాజు కోరారు. అలానే వేదిక పై ఉన్న మాదిగ పెద్దలు ఈ ప్రాంత మాదిగలను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం చిన్న సుబ్బారావు మాదిగ జిల్లా ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

అల్లూరి జిల్లా అధ్యక్షులుగా మోర్త బుజ్జి బాబు ను,రాష్ట్ర కార్యదర్శిగా నిడమర్తి చిన్న బాబును నియమించారు. మండల కన్వీనర్‌గా పెద్దాడ నూకరాజును నియమించడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులుఅయినవిల్లి యోహాన్ బోడపాటి కామరాజు, గుండెపల్లి జీవరత్నం, పిల్లి కిరణ్,అయినవిల్లి తాతారావు, కోరుబిల్లి నూకరాజు, పెదపూడి లోవరాజు, మోర్త శ్రీను తదితరులు వున్నారు.

# సిపిఎం మహాసభలు తేదీల మార్పు




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో ఈ నెల 15, 16, 17 తేదీలలో సిపిఎం కాకినాడ జిల్లా మహాసభలు జరిగే తేదీలను మార్పు చేసినట్లు సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం విస్తృత సమావేశం, యాసలపు సూర్యారావు భవనంలో క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహాసభల తేదీలను మార్పు చేయడం జరిగిందని, ఈ మహాసభలను డిశంబర్ 20,21,22 తేదీలలో జరపాలని నిర్ణయించినట్లు సూరిబాబు తెలిపారు. మహాసభలకు సహకారం అందిస్తున్న పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. తేదీలలో మార్పుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, కూనిరెడ్డి అప్పన్న, అరుణ, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, నరసింహమూర్తి, గడిగట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు

**– ఎడిఎ దైవకుమార్**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, ఆర్.బి.పట్నం, ఆర్.బి.కొత్తూరు గ్రామలాలలో రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం వ్యవసాయ అనుబంధ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా ఎడిఎ నల్లి దైవకుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్‌కు సంబంధించి పిపిసి సిబ్బందిని నియమించడం జరిగిందని, రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడిఎ తెలిపారు. ఏఓ సంజయ్ కుమార్ తెలుపుతూ, నోటిఫైడ్ క్రాప్స్‌కు డిశంబర్ నెలలోగా క్రాప్ ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని, రైతులం దరూ ఈ విషయం గ్రహించి, కామన్ సర్వీస్ సెంటర్‌లలోగాని, బ్యాంక్‌లలో గాని ఇన్సూరెన్స్ చేయించు కోవలసినదిగా సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారి డా.రాకేష్ పశుగణన సర్వేపై వివరించారు. పశు వైద్య సేవలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి బి.రాగ స్రవంతి, విఏఏలు పి.సత్య, గ్రామ రైతులు యెంద్రు రామారావు, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంను పరిశీలించిన ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి–2 వి.ఆర్.కె.చౌదరి ఫిజియోథెరపి పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నిన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ వి.అపర్ణ, భవిత విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రోడ్డు మరమ్మత్తులు చేస్తాం

**– సూర్య కథనానికి స్పందించిన ఆర్&బి అధికారులు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట, మండపేట నియోజకవర్గాలకు సరిహద్దు గ్రామమైన నారాయణలంకకు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో గుంతలమయంగా మారింది. దీంతో అక్కడి నివాసులు, వ్యవసాయం పనుల నిమిత్తం వెళ్లే రైతులు,విద్యార్థులు ఇబ్బ ందులకు గురవుతున్నారు.ఈ సమస్యపై నేటి దినపత్రిక సూర్య పేపర్‌లో "అధ్వానంలో రోడ్డు..అవస్థలలో నివాసులు" అనే శీర్షికతో మంగళవారం ప్రచురితం అయ్యింది.దీనిపై కొత్తపేట ఆర్&బి అధికారి జె.ఇ రవీంద్ర స్పందిస్తూ త్వరలోనే రోడ్డు మరమ్మత్తులు చేస్తామని తెలిపారు.సుమారు ఏడు లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

# ఉచిత ఇసుక కొరకు నిబంధనలు తప్పనిసరి

**– సచివాలయం అనుమతి పత్రంతో ఉచిత ఇసుక లభ్యం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక తరలింపు నేపథ్యంలో అధిక చార్జీలను వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు, ట్రాక్టర్ యజమానులు ఆరోపిస్తున్న తరుణంలో పెండ్యాల తీపర్రు ఇసుక ర్యాంపులలో ట్రాక్టర్లకు అధిక చార్జీలను వసూలు చేస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో నవంబర్ 12వ తేదీమంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, పెరవలి తహసిల్దార్ అచ్యుత కుమారి, తణుకు తహసిల్దార్ అశోక్ వర్మ, పెరవలి డిప్యూటీ తహసిల్దార్ కే. సన్నిబాబు, తీపర్రు ఇసుక ర్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ కౌసర్ భానో మాట్లాడుతూ ఉచిత ఇసుక తరలింపు నిమిత్తం ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఉచిత ఇసుక పొందాలనుకునేలబ్ధిదారులు సచివాలయాల వద్ద నుండి నిర్మాణ నిమిత్తం అనుమతి పత్రంతో ఎవరి అనుమతి లేకుండా లోడింగ్ నిమిత్తం తగుచార్జీలు చెల్లించి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. ఇసుక అనుమతి కొరకు ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు పద్ధతులు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వీఆర్వోలు కే.రామకుమార్, నారాయణ, పి. భీమరాజు, సత్యనారా యణ, గణపతి ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను కించపరిస్తే సహించేది లేదు

**– అసభ్యంగా మాట్లాడిన జిలాని భాషా బహిరంగ క్షమాపణ చెప్పాలి**



**– పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కడపకు చెందిన టిడిపి నేత జిలాన్ భాషా... నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడటం అతని అహంకారపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇలాంటి అహంకారపూరితం కలిగిన వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసి అట్టడుగు బడుగు బలహీన వర్గాలు, బీసీలపై వారికున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలపై, బీసీలపై నోటికి వచ్చినట్లు ఇష్టానుసారంగా మాట్లాడే ఇలాంటి వ్యక్తుల పట్ల ఆయా పార్టీల అధిష్టానాలు తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఎవరైనా ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ నల్లమిల్లి అర్పణ కుమార్, పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ప్రెసిడెంట్ అల్లూరి వెంకటపతి, సెక్రెటరీ నల్లమిల్లి పవన్ కుమార్ క్యాషియర్ కోట సత్తిబాబు. ద్రాక్షారపు దత్తు చిక్కాల రాజేష్ దోమాడ నగేష్ ద్రాక్షారపు రమేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల అబ్కారీ అధికారులు...!

1పేజీ తరువాయి





జాతీయ రహదారిని ఆనుకొని తొండంగి మండలం బెండపూడి గ్రామం, అన్నవరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గంలో దాబాల్లో విచ్చలవిడిగా మద్యాన్ని అనుమతిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం. కానీ ఇవన్నీ ఏమాత్రం పట్టించుకోని బెండపూడి గ్రామంలోని రాయుడు దాబా హొటల్‌లో విచ్చలవిడిగా మద్యాన్ని అనుమతిస్తూ వారివ్యాపారాన్ని పెంచుకుం టున్నారు. ఈ దాబాల్లో ఉదయం 11 గంటల నుండి రాత్రి వరకు మద్యం దాబాల్లోకి అనుమతిస్తున్నారు. పక్కనే వైన్ షాపు ఉండటంతో అక్కడినుంచి దాబాలో ఉన్న మందుబాబులకు దాబా యజమానులే వ్యక్తిని నియమించి ఇక్కడికే మద్యం తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.రాయుడుదాబాల్లోనే మద్యం విచ్చలవిడిగా అనుమతిస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు శాఖలకు నెలనెలా వేలల్లో మామూళ్ళు అందడంతో ఇటువైపురావడంలేదని చెబుతున్నారు. ఎవరైనా భక్తులు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఒక్కో దాబా నుంచి నెలకి ఇరవై వేలు చొప్పున ఒక్కో శాఖ అధికారికి అందుతుం దని తెలుస్తోంది. ఇంత మొత్తంలో అందడం వల్లే కనీసం వీళ్ళు అటువైపు రావడం లేదని, ఫిర్యాదులు అందిన మామూలు గా తీసుకుంటున్నారని భక్తులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు శాఖలు..జాతీయ రహదారిని ఆనుకొని తొండంగి మండలం బెండపూడి గ్రామం, అన్నవరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గంలో అన్నవరం సత్య దేవుని ఆలయానికి వెళ్ళే ప్రధాన రహదారి వెంబడి పక్కనున్న రాయుడు దాబాతోపాటు ఇతర దాబా హొటళ్ళలో మద్యం అమ్మకాలు, వినియోగం జరుగుతున్నా...ఎక్సైజ్, పోలీసు శాఖ పట్టించుకునే దాఖలాలు తక్కువే. కాకినాడ ఎక్సైజ్ సూపర్డెంట్ గా కొత్తగా వచ్చిన అధికారిని, పెద్దాపురం డిఎస్పీగా కొత్తగా వచ్చిన అధికారి నిజాయితీ గల అధికారులుగా అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. ఈ సంబంధిత శాఖ అధికారులు దాబాలపై దాడులు చేసి చర్యలు తీసుకోవాలని అన్నవరం సత్యదేవుని చెంత భక్తులకు, మహిళలకు, వృద్ధులకు, విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.దీనిపై చర్యలకే వేచి చూద్దాం.

# అంగవైకల్యంతో బాధపడుతున్నా.. రక్తదానానికి ముందుకొచ్చిన టీచర్లు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగవైకల్యంతో బాధపడుతూ రక్తదానం చేయడానికి తాము ఏ మాత్రం వెనుకంజ వేయబోమని ఇద్దరు కార్పోరేషన్ పాఠశాలకు చెందిన టీచర్లు నిరూపించడం గొప్ప విషయం. తొలిసారిగా వీరిరువురు స్థానిక రెడ్ క్రాస్‌లో చేయూత సేవా సంస్థ నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. భార్య భర్తలు ఇరువురు రక్తదానం చేయడం ఈ శిబిరంలో హైలైట్ నిలిచింది.
కాకినాడ రామకృష్ణారావుపేట మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న వెలమర్తి స్వాతి అంగవైకల్యంతో బాధపడుతున్నారు. అదేవిధంగా కాకినాడ జగన్నాధపురంలోనున్న నేతాజీ మున్సిపల్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్న పోచమ్మ కూడా అంగవైకల్యంతో బాధపడుతున్నా రక్తదానం చేయడమే కాక ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న తన భర్త కిరణ్ రాజ్ చేత కూడా రక్తదానం చేయించడం అందరిలో ఆశ్చర్యం, ఆనందం కలిగించింది.చేయూత సంస్థ వ్యవస్థాపకులు విద్యావేత్త డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తమ సంస్థ నుండి రక్తాన్ని అందించాలన్న విజ్ఞప్తి మేరకు ఉపాధ్యాయ వర్గం ముందుకు కదిలిరావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. చేయూత సంస్థ కార్యదర్శి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అలీమ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 40 మంది దాకా స్వచ్ఛంద రక్తదానం చేసారని ఆయన తెలిపారు. త్వరలో మండలాల వారీగా విద్యాశాఖ అధికారుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి రెడ్ క్రాస్ మరియు రోటరీ సంస్థలకు సహకరిస్తామని తెలిపారు. అంగవైకల్యం ఉన్నప్పటికీ తొలిసారిగా రక్తదానానికి ముందుకొచ్చిన స్వాతి మరియు పోచమ్మ లను ఘనంగా సత్కరించి ప్రత్యేక జ్ఞాపకలను శాలువాలను అందించారు. ఇటువంటివారిని అందరూ అభినందించడంతోపాటు వారి ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందిగా అలీమ్ విజ్ఞప్తి చేశారు.

# తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ (టిఈసిసి)తో 'ఆదిత్య' అవగాహన ఒప్పందం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ (టీఈసీసీ) యొక్క విద్యావిభాగంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయు)పై సంతకం చేసినట్లు యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. ఇది సాంస్కృతిక మరియు విద్యా మార్పిడిని పెంపొందించడానికి ప్రధాన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. ఈ సహకారం ఆదిత్య యూనివర్శిటీ విద్యార్థులలో ముఖ్యంగా మాండరిన్‌లో భాషా నైపుణ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాల కోసం వారి అభ్యాస అనుభవాన్ని మరియు భాషా నైపుణ్యాలు మెరుగుపరచడంపై దృష్టి సారిస్తోంది అని వివరించారు. ఆదిత్య యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పి.ఎస్. రంజిత్ మరియు టీఈసీసీలో ఎడ్యుకేషన్ డివిజన్ డైరెక్టర్ పీటర్స్ చెన్, భారతదేశంలో తైవాన్ రాయబారి బౌషువాన్ గెర్, సీఈఓ విజయ కౌమార్ సాక్షిగా జరిగిన కార్యక్రమంలో ఎంఓయూపై సంతకాలు చేశారు.ఈ సహకారం కింద, పాఠ్యాంశాలను రూపొందించడంలో మరియు మాండరిన్ భాషా కోర్సులను మూల్యాంకనం చేయడంలో నిపుణులైన మాండరిన్ ఉపాధ్యాయులను నియమించడంలో టి.ఈ.సి.సి విశ్వవిద్యాలయానికి సహాయం చేస్తుంది. ఈ ఉపాధ్యాయులు అవసరమైన సెమిస్టర్‌లలో మాండరిన్ భాషా కోర్సులను నిర్వహిస్తారు, విద్యార్థుల భాషా నైపుణ్యాలు మరియు సాంస్కృతిక అవగాహనను విస్తృతం చేయడంలో సహాయపడతారు, ప్రత్యేకంగా తైవాన్ సెమీకండక్టర్ మరియు ఐ.టి. పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్... భారతదేశం మరియు తైవాన్ మధ్య విద్యా మరియు సాంస్కృతిక సంబంధాలు బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దిశను సూచిస్తుంది. గ్లోబలైజ్డ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించే ఆదిత్య యూనివర్సిటీ మిషన్‌కు ఈ సహకారం మద్దతునిస్తుంది. మాండరిన్ భాషా బోధన మరియు తైవానీస్ సంస్థలతో భాగస్వామ్యం ఏకీకరణ ద్వారా, విద్యార్థులు విభిన్న దృక్కోణాలు మరియు విద్యా వాతావరణంతో నిమగ్నమయ్యే అవకాశం ఉంటుంది.ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిత్య యూనివర్శిటీలో తైవాన్ ఎడ్యుకేషన్ సెంటర్ స్థాపన మాండరిన్ భాషా అభ్యాసం మరియు సాంస్కృతిక మార్పిడికి కేంద్రంగా ఉపయోగపడుతుంది, తైవాన్ పరిశ్రమలకు ప్రత్యేకమైన విద్యా వనరులు మరియు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు అందిస్తుంది.

# మండలంలో బిజెపి సంఘటన్ పర్వ్ కార్యక్రమం



యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : కొత్తపల్లి మండలం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి సంఘటన పర్వ్-2024, కార్యశాల, సమావేశం కొండేవరం గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి యు.కొత్తపల్లి మండల పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బుర్రి మురళీధర్‌రావు హాజరయ్యారు. అసెంబ్లీ కో-కన్వీనర్ వాసంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా కొత్తపల్లి మండలంలో బూత్‌లలో కమిటీలు వేయాలని, కేంద్రం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంది కొండలరావు, స్టేట్ వివర్ సెల్ కో-కన్వీనర్ రావణం సుబ్రహ్మణ్యం, కొమ్మినేడి భద్రరావు, గుర్తిత్తి గోవింద్, మేడ్చుటి వెంకటరమణ, కాకర్ల బాబ్జి, అడబాల వీర మోహన్‌రావు, మేడసాని వరలక్ష్మి నారాయణ, గౌరీ హాజరైనారు.

## మంత్రిని లోకేష్‌ను సత్కరించిన పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఉండవల్లిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ సోమవారం సత్కరించారు. ఈ సందర్భ ంగా ఆయనతో కులాల కార్పొరేషన్ ద్వారా ఆయా కులాలకు రుణాలు మంజూరు చేసి వ్యాపారవేత్తలుగా, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేలా కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయలేదని డివి వివరించారు. ఈ సందర్భంగా నాలుగు నెలలలో తప్పకుండా చేద్దామని మంత్రి అన్నారని డివి తెలిపారు.

# మాతా,శిశు మరణాలు సంభవిస్తే బాధ్యులపై చర్యలు

### – ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశం హాల్లో ఏడియం అండ్ హెచ్‌ఓ, గర్భకోస వ్యాధులకు సంబంధించిన రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వాసుపత్రులకు సంబంధిం చిన వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, సూపర్వైజర్‌లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఆశ సవర్కర్లతో ప్రాజెక్ట్ అధికారి మాతృ మరణాలు, శిశు మరణాలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో మాతృ మరణాలు, శిశు మరణాల సంభవించకుండా కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఎక్కడైనా మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవిస్తే సంబంధిత వైద్యాధికారులపై శాఖాపరమైన చర్యలు



తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు.ఏజెన్సీల్లోని ఎప్పటికప్పుడు ఫీవర్ కేసులు సంభవించకుండా డోర్ టు డోర్ సర్వే చేయాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అదేవిధంగా శిశు మరణాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత



వైద్యాధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏడియం అండ్ హెచ్‌ఓ జి.శిరీష, వైద్యాధికారులు వినోద్, షాహిన్, సంతోష్, గర్భాశయ వైద్య నిపుణులు లక్ష్మి, ఒమీనా, ఝాన్సీ, సుప్రియ, హిమజ, ఎంపీహెచ్‌ఓ పీటర్, హెల్త్ మానిటరింగ్ సెల్ అధికారి ఝాన్సీ, అన్ని మండలాలకు సంబంధించిన ఎయన్‌యంలు, సూపర్వైజర్లు, ఐసీడిఎస్ ప్రజలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ ఎడ్యుకేటర్స్, ఎంపీహెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ‘పీస్ విత్ నో లిమిట్స్’ కాన్సెప్టుతో డ్రాయింగ్ కాంపిటీషన్



కాకినాడ, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్.బి.నగర్ న్యూ సెంచరీ స్కూల్ నందు విద్యార్థులకు ‘పీస్ విత్ నో లిమిట్స్’ కాన్సెప్టుతో డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ జె.జి. ప్రకాష్, క్లబ్ సెక్రెటరీ వి.వి.రమణ, రీజినల్ చైర్ పర్సన్ పి.వి.రాజేశ్వరి, స్కూల్ ప్రిన్సిపల్ నిహారిక మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్యలో “శ్రీ సహస్ర చండీ యాగం”

### – వేద ఘోషతో మార్మోగిన ఆదిత్య ప్రాంగణం



గండేపల్లి, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం నందు ది .12-11-2024 నుంచి 16-11-2024 వరకు చతుర్వేద పారాయణ పురస్సర “శ్రీ సహస్ర చండీ యాగం” నిర్వహించనున్న విషయం విధితమే. ‘శ్రీ సహస్ర చండీ యాగం” ఉదయం 5:00 గంటల నుండి గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది అని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా.నల్లమిల్లి శేషారెడ్డి తెలియజేశారు. గణపతి పూజ,పుణ్యాహ వాచనం, దీక్షా ధారణ, గోపూజ, యజ్ఞ శాల సంస్కారం, అఖండ దీపారాధన, రుద్రాభిషేకం, చండీ హోమం, చండీ పారాయణం, నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది. ఈ కార్యక్రమాలు ఐదు రోజులు జరుగుతాయని, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం చాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రో చాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, శృతి రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి, సుగుణ రెడ్డి, ఆదిత్య కంస్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర్ రెడ్డి, గాయత్రి రెడ్డి మరియు ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది మరియు 100 మంది ఋత్విక్కులు, భక్తులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా బొంతు గంగాధరరావు



అంబాజీపేట,మేజర్‌న్యూస్ : శెట్టిబలిజ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరుగా బొంతు గంగాధరరావు (పెదబాబు) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందినట్లు ఆయన మంగళవారం తెలిపారు. అంబాజీపేటకు చెందిన బొంతు గంగాధ రరావు టిడిపి సీనియర్ నాయకుడుగా కొనసాగుతూ గత పాలకవర్గంలో అంబాజీపేట మండల జెడ్పిటిసి సభ్యుడుగా సేవలం దించారు. ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు.పార్టీ అభివృద్ధితో పాటు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన పెదబాబు సేవలను గుర్తించిన టిడిపి అధిష్టానం రాష్ట్ర పదవిని అప్పగించి తగిన విధంగా గౌరవించిందని పలువురు అన్నారు. అంబాజీపేట-మాచవరం శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొమ్మేటి రామారావు ఆధ్వర్యంలో అంబాజీపే టలోని పెదబాబు స్వగృహం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి, జనసేన, బిజెపి కూటమి శ్రేణులు పెదబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్‌గా నియమితులైన తుమ్మల రామస్వామి మంగళ వారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత దాడులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి. డి అర్జునరావు ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై పి.చిట్టిబాబు ఆధ్వర్యంలో పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిదిలోని పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామంలో మంగళవారం దాడులు నిర్వహించి, 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి. డి అర్జునరావు తెలిపారు.

ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు, మరియు ఇప్పటి వరకు పెద్దాపురం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పులిసిన బెల్లపు ఊట, డ్యూటీ పెయిడ్ లిక్కర్ మరియు సారాయి కలిపి మొత్తం 18 కేసులు పెట్టి, 9 మంది ముద్దాయిలు అరెస్టు చేసి , 4.68 లీటర్ల డిపిఎల్, 39.5 లీటర్ల సారాయి సీజ్ చేసి 8400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి 7 మంది సారాయి ముద్దాయిల ను బైండోవర్ చేసి, పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో మత్తు పదార్థాల జోలికి పోవద్దని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని పెద్దాపురం ఎక్సైజ్ సీఐ అర్జునరావు తెలిపారు.

# బాలుని మృతిపై దర్యాప్తు పారదర్శకంగా జరగాలి

### – బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్




కాకినాడ, మేజర్ న్యూస్ : రాజేశ్వరి అపార్ట్‌మెంట్ ఆవరణలో 14-10-2024 తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన 13 ఏళ్ల బాలుడు చరణ్ శ్రీతేజ కుటుంబాన్ని రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14-10-2024న రాజేశ్వరి అపార్ట్మెం ట్స్‌లోకి వెళ్లిన బాలుడు మృతి చెందగా బాధిత కుటుంబం చెప్పిన దాని ప్రకారం ఉదయం సుమారు 10:30 నుండి 11:30 మధ్యలో సంఘటన జరిగితే పోలీసు వారు సాయంత్రం 5:00 గంటల వరకు రాకపోవడం, ఈలోపే సైట్ ఆఫ్ ఇన్సిడెంట్ మార్చి వేయడం తదితర అంశాలు చూస్తుంటే ఉద్దేశపూర్వకంగా పోలీసు శాఖ దర్యాప్తును ప్రక్కదోవ పట్టిస్తుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. బాధిత కుటుంబానికి న్యాయం పొందే హక్కు రాజ్యాంగం కల్పించింది. దర్యాప్తు సజావుగా రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా పారదర్శకంగా జరగాలి. ఈ కేసు విషయంలో పోలీసులు బాధితులను బెదిరిస్తే కాకినాడ జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలి. బాలుడి మరణానికి కారణం తెలిసేంతవరకు బాధిత కుటుంబానికి రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆర్‌సిపిఐ అండగా ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలిపారు.

# వైఎస్‌ఆర్సీపీ పార్టీ విడిచే ఆలోచనే లేదు

### – ప్రజలు ఎటువంటి అపోహలు నమ్మవద్దు
### – అమలాపురం మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ డా. పండుల రవీంద్రబాబు



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : వైఎస్‌ఆర్సీపీ పార్టీని వీడి వేరే పార్టీలో చేరుతున్నారనే వస్తున్న వార్తలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్సీ డా. పండుల రవీంద్రబాబు మంగళవారం విజయవాడ నుంచి కాకినాడ క్యాంపు కార్యలయాం ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్సీపీ పార్టీ వీడాల్సిన అవసరం లేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే నా ప్రయాణం ఆయన స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 వరకు దేశంలో ఎవరూ చేయని విధంగా రాష్ట్ర అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో చేసి చూపెట్టారు అన్నారు.

రాష్ట్రంలో అన్ని కులాలతో సమానంగా దళితులకు కూడా పెద్ద పీట వేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన రాష్ట్రం, ప్రజల, నాయకులు పట్ల నిబద్ధత కలిగి ఉండే వ్యక్తి అని అటువంటి వ్యక్తిని, ఆ పార్టీ విలువలను వదిలి వేరే పార్టీకి వెళ్లే ఆలోచన ఎన్నడూ లేదన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్స్ మరియు కరపత్రాల ఆవిష్కరణ



కాకినాడ, మేజర్‌న్యూస్ : పౌర గ్రంథాలయశాఖ అధీనంలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్స్ మరియు కర పత్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ షణ్మోహన్ సగిలి ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించుట జరుగునని, అలాగే ఈ సంవత్సరం కూడా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ది.14-11-2024 నుండి 20-11-2024 వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు అనగా మొదటి రోజు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం మొదలు బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కవి సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్కరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగునని అన్నారు. కావున ఈ వారోత్సవాల్లో అందరూ పాల్గొని ఈ వారోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కె.కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీపురం వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది డి.రవికుమార్, ఎస్.రాజు మరియు కార్యాలయ సిబ్బంది ఎం.శ్రావ్య, టి.సాయి వెంకట్రావు పాల్గొనడం జరిగినది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశం మీద దృష్టి పెట్టి అవగాహన పెంపొందించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మానికి డీఆర్వో జె.వెంకటరావు.. కెఎస్‌ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణిలతో కలిసి హాజరై నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో గోదావరి, ఏలేరు, పుష్కర, పంప, సుబ్బారెడ్డి సాగర్, తాండవ, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆయకట్టు కింద ఉన్న నీటి సంఘాలకు ఎన్నికలకు ఈ నెల 20న ఆయా మండలాల వారిగా నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు.


ఇప్పటికే ప్రాదేశిక నియోజకవర్గం వారిగా రైతులు ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. ఈ ఓటరు జాబితాపై ఈ నెల 15వరకు కాకినాడ, పెద్దాపురం ఆర్డీవో కార్యాలయాల్లో అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలని డీఆర్వో తెలిపారు. అనంతరం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై అనుసరించాల్సిన విధానాలపై మాస్టర్ ట్రైనీ, ఇరిగేషన్ డీఈ ఏ.రవికుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.శిక్షణ కార్యక్రమంలో పెద్దాపురం ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇరిగేషన్ ఏఈలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ వాయిదా వేయకుండా నోటిఫికేషన్ విడుదల చేయాలి

### – ఏ.పి.టిఎఫ్. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు నాగాబత్తుల నరసింహమూర్తి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ నెపంతో డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా వేయడం తగదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు నాగాబత్తుల నరసింహమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది నవంబర్ 6న నోటిఫికేషన్ ఇచ్చి వచ్చే మార్చిలోగా నియామకాలు చేస్తామని ప్రభుత్వం గతంలో మాట ఇచ్చిందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం వేలాది మంది నిరుద్యోగులు ఎదురుచూ స్తున్న తరుణంలో వాయిదా వేయడం సమంజసం కాదన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే డీఎస్సీ ప్రకటించి ఆ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంను సాకుగా చూపించి డీఎస్సీ వాయిదా వేయకుండా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

## గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు పత్రిక ఆవిష్కరణ



అంబాజీపేట, మేజర్ న్యూస్ : మండలంలోని చిరతపూడి గ్రామంలో తన స్వగృహం వద్ద గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు గోడ పత్రికను ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ అధికారి ఇళ్ళ ఏడుకొండలు సోమవారం ఆవిష్కరించారు. మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న పి.గన్నవరం శ్రీ సాయి తేజ జూనియర్ కళాశాలలో అవార్డు ప్రధానోత్సవం జరుగుతుండడం సంతోషమ న్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేస్తున్న సేవకులను గుర్తించి, గౌరవించడం వలన వారిలో మనోధైర్యం పెరిగి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతారని ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ అధికారి ఇళ్ళ ఏడుకొండలు అన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగబోయే గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ విచ్చేయుచున్నారని ఏడుకొండలు తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పెద్దలను గౌరవిస్తూ, చిన్నారు లను ప్రోత్సహిస్తూ, వివిధ రంగాలలో సేవలందిస్తున్న కవులు, కళా కారులు, రక్త దాతలు, ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులు అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన మమత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్‌ను ఏడుకొండలు అభినందించారు.

## నీటి సంరక్షణ నీటి నిల్వపై విద్యార్థులకు అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నీటి నిల్వ, నీటి భద్రత, సంరక్షణ పై అధికారులు అవగాహన కల్పించారు. ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించినజల ఉత్సవంలో భాగంగా నీటిని శుద్ధి చేయుట నీటి పరీక్షల పై అవగాహన కల్పిస్తూ నీటి పరీక్ష ఎలా చేయాలో ప్రయోగం చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సత్యనారాయణ దొర , సూరయ్య రెడ్డి,ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ నాయక్, ఏపీఓ సురేష్ కుమార్, ఏపీఎం సవలం, హెచ్ ఎం నాగసుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## నారా లోకేష్‌ని మర్యాదపూర్వకముగా కలిసిన పేరాబత్తుల రాజశేఖరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ని సచివాలయంలో కూటమి బలపరిచిన తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మర్యాదపూర్వకముగా కలిసి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు వివరాలు వివరించారు. ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఇంచార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్‌లు, నాయకులందరి సహాయముతో ఓటరు నమోదుకు సహాయకేంద్రాలు ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్స్ అందరికి అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు రాజశేఖరం తెలియజేసారు.

# ఎఫ్ఆర్ఎస్‌తో ఉద్యోగుల జీవితాలను నాశనం చేయకండి

**- రాష్ట్ర అధ్యక్షులు టీ.జోగారావు**

**కూనవరం, మేజర్ న్యూస్ :** జగన్ ప్రభుత్వం ఏ ఆలోచనతో ఎఫ్ఆర్ఎస్ ప్రవేశపెట్టిందో వద్దని ఉద్యోగులు వ్యతిరేకించారో అదే ఎఫ్ ఆర్ ఎస్ నీ ఈ ప్రభుత్వం ఉద్యోగుల మీద బలవంతంగా ప్రయోగిస్తుంది, సమయం పాటించడం లేదని జీతాల మీద కోత విధిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా జీతాలు కట్ చేస్తున్నారు ఫీల్డ్ వర్క్ సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ విధానం కుదరదు అని తెలిసి కూడా బలవంతంగా వాళ్ళ మీద ఎఫ్ ఆర్ ఎస్ హస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు, ఇది ఎంత వరకు సమంజసం అనేది ప్రభుత్వం ఒకసారి ఆలోచనా చెయ్యాలనీ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మెడికల్ డిపార్ట్మెంట్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అని తెలిసి కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలని ప్రయత్నించడం ఎంత వరకు కరెక్ట్ అనేది ఆలోచించాలని కోరుతున్నారు, అదే కాకుండా మూడు రోజులు లేట్ అటెండెన్స్ పడితే ఒక రోజు సెలవుగా ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు చేస్తున్నారు కాని వ్యాక్సిన్ వేసేటప్పుడు ఉదయం ఏడు గంటలకు వచ్చి వ్యాక్సిన్ వేస్తున్నారు, జూమ్ మీటింగ్ ఉంది లేదా టార్గెట్ పూర్తి కలేదు అని సమయంతో సంబంధం లేకుండా రాత్రి సమయంలో కూడా ఇంట్లో ఉండి కూడా పని చేస్తున్నారు , అత్యవరమైతే కొన్ని కొన్ని సందర్భాలలో ఫీల్డ్ సిబ్బంది పేషెంట్ తో హాస్పిటల్స్‌కి వెళ్తున్నారు మరి ఇలాంటి సందర్భాలను , సమయాలను ఎందుకు డ్యూటీ చేసినట్టుగా తీసుకోవడం లేదు కేవలం లేట్ ఐతే మాత్రమే ఎందుకు తీసుకుంటున్నారు, అధిక సమయం డ్యూటీ చేసిన సమయాన్ని కూడా లెక్కలోకి తికుకోవాలి కదా అది మాత్రం చేయరు మెడికల్ డిపార్ట్మెంట్‌లో అత్యవసరంగా వచ్చినా పేషెంట్లను వారి ప్రాణాలను కాపాడటానికి ఒక ఉద్యోగి సమయన్ని కేటాయిం చాలా???? ఎఫ్ ఆర్ ఎస్ పెట్టడానికి సమయం కేటాయించలా? అనేది కూడా ప్రభుత్వ అధికారులు ఒకసారి ఆలోచనా చెయ్యాలనీ కోరుతున్నామని అన్నారు. ఇంకా ఏజెన్సీ ఏరియాలో అయితే టెక్నికల్‌గా చాలా సమస్యలు ఉన్నాయి ఇలాంటివి అన్ని పక్కన పెట్టీ బలవంతంగా ఉద్యోగుల మీద ఎఫ్ ఆర్ ఎస్ హస్త్రాన్ని



ప్రయోగించి ఉద్యోగుల జీతాలు కట్ చెయ్యడం వారి శ్రమను దోచుకోవడమే అవుతుంది ఇది సరైనా విధానం కాదు ఉద్యోగుల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని కోరారు.

కార్మిక చట్టలా ప్రకారం ఒక ఉద్యోగి 8 గంటలు పని చెయ్యాలి అలా కాకుండా ఇష్టారీతిన పని చేయిస్తున్నారు మెడికల్ డిపార్ట్మెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేస్తున్న ముగ్గురు స్టాఫ్ నర్సులలో ఒకరు సెలవు పెడితే ఉన్న ఇద్దరు 12 గంటలు పని చేయాల్సి వస్తుంది ఇలా డిపార్టుమెంటు లో ఎన్నో సమస్యలు ఉన్నాయి ఇవన్ని పరిష్కరించకుండా ప్రభుత్వ అధికారులు ముందుకు వెళ్తున్నారు అలా కాకుండా ఈ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా, ఉద్యోగులు ప్రశాంతత వాతావరణంలో ఉద్యోగాలు చేసే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల నుండి ఉద్యోగ సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత మొదలవుతుందని హెచ్చరించారు.

## చేతి పంపును ఏర్పాటు చేసిన కో-ఆప్షన్ సభ్యుడు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాబక్షు చేతి పంపును ఏర్పాటు చేసారు.ముదినేపల్లి మసీదు సమీపంలో పోలరాజ్ కాలువ గట్టు ఇళ్ల మధ్య ఏర్పాటు చేశారు. ఇంతకుముందు జడ్పీ స్కూల్ ప్రధాన రహదారి చెంతన,రంగాపురం స్కూలు సమీపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ పంపులు ఏర్పాటు చేయడం పై స్థానికులు అల్లాబక్షుని అభినందించారు. ఈ కార్యక్రమంలో దండుబోయిన నాని,షేక్ బాషా, ముదినేపల్లి మసీద్ అఫీసాబ్,షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న అన్నదాన ట్రస్ట్‌కు రూ.3లక్షల 50 వేలు విరాళం



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న నిత్య అన్నదాన ట్రస్ట్‌కు తూర్పు విప్పర్రు గ్రామానికి చెందిన వానపల్లి బాలాజీ రూ.2లక్షల 50 వేల116లు విరాళాన్ని అందిం చారు.అలాగే తాడేపల్లిగూడెం గ్రామానికి చెందిన హరి ప్రసాద్ శ్రీమతి భాగ్యలక్ష్మి దేవి శ్రీవారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ.1 లక్ష విరాళం వకుళమాత అన్నదాన సదనము నందు సూపర్డెంట్ దాతలు ముందుగా స్వామివారిని అమ్మవార్లుని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద విరాళాన్ని అందించారు.

వారికి ఆలయ సూపరింటెండెంట్ హైగ్రీవ చారి అన్నదాన బాండు స్వామివారి ప్రసాదాలను దాతకు అందించారు.

## విద్యార్థి దశ నుంచే జీవన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సర్.సి.ఆర్.రెడ్డి కళాశాల ఎం.బి.ఏ., సి.ఐ.ఐ.ఈ. ఈ.డి.సి.,ఐ.క్యూ.ఎ.సి.సంయుక్త ఆధ్వర్యంలో 'ఉద్యోగ లక్ష్యాలు'అనే అంశంపై మంగళవారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ ఎమ్.వి. రామప్రసాద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జీవన లక్ష్యాలు నిర్దేశించు కొవాలని, అందుకు అనుగుణంగా జ్ఞాన సముపార్జన, నైపుణ్య లక్షణాలు వృద్ధిచేసుకోవాలని సూచించారు. డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలు సంపాదించే రోజులు పోయాయని, అందువల్ల ప్రతీ విద్యార్థి కాలానుగుణంగాతమనైపుణ్యాలను మెరుగు పరుచుకో వాలని, అందుకు సంబధించిన ఇంగ్లీష్ పరిజ్ఞానం పై పట్టు,వార్తా పత్రికలు చదివే అలవాటు,సాఫ్ట్ స్కిల్స్,కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చూపించారు.

ఈ కార్యక్రమంలో సర్ సి.ఆర్.ఆర్. పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు, పి.జి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్.బాబు యలమర్తి, ఎం.బి.ఏ డైరెక్టర్ డా. రంగు శ్రీనివాసరావు, సి.ఐ.ఐ.ఈ,ఈ.డి.సి. కో-ఆర్డినేటర్ డాక్టర్ తేర రాజేష్, అధ్యాపకలు డా.వైసౌజన్య,యం.ఉపేంద్ర, జివిఎస్ రవీంద్రబాబు, ఎం.సి.ఏ. విభాగాదిపతి ఎమ్ రత్నాకర్, పాలి హేమంత్ సుబ్బారావు, వి శ్రీనివాసరావు, పి అపర్ణ,ఎన్.సురేష్క ుమార్, సిహెచ్ జ్యోతి ఐ.క్యూ.ఎ.సి. కో-ఆర్డినేటర్ డా.జి రాము ముఖ్యఅతిథి ప్రొఫెసర్ ఎమ్.వి. రామప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

## అడాప్ట్ ఫౌండేషన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**- చైర్మన్ భూపతి రాజు పెండేటి**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామాన్ని దత్తత తీసుకుని ఆధునిక వైద్య సేవలు సురక్షిత తాగునీరు అందిస్తున్న అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ చైర్మన్ భూపతి రాజు పిండేటి అన్నారు. అమెరికాలో ఉంటున్న ఆత్రేయపురానికి చెందిన వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత రామకృష్ణ రాజు నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను గురించి గ్రామ పెద్దలకు స్థానికులకు వివరించారు. సామాన్యులు పేదలకు అత్యంత బారంగా వుండే క్యాన్సర్ తదితర రోగాల బారిన పడిన సమయంలో సంస్థ ద్వారా ఆధునిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారం అందడానికి వీలులేని వైద్య సేవలు ట్రస్ట్ ద్వారా అందించి పేద ప్రజల రక్షణకు సంస్థ వైద్య సేవలు అందిస్తూ సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల ప్రాణాలు నిలిపేందుకు అడప్ట్ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి రామరాజు, వుద్దరాజు విజయలక్ష్మి, నడింపల్లి వెంకటరామరాజు, యలమర్తి వెంకటేశ్వరరావు, బాబ్జి, గ్లోబల్ ఫౌండేషన్ స్థానిక కోఆర్డినేటర్ గాదిరాజు ప్రసాద్ రాజు, చేకూరి కృష్ణంరాజు, రమేష్ రాజు, అడ్డాడ సాంబ మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 14న గ్రామ వాలంటీర్లు జిల్లా సదస్సు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదిన రంపచోడవరంలో జరిగే గ్రామ వాలంటీర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని, బకాయి వేతనాలు చెల్లించాలని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రూ. 10 వేలు గౌరవ వేతనం వాలంటీర్లకు చెల్లించాలని కోరుతూ ఈ నెల 14వ తేదీన రంపచోడవరంలో గ్రామ వార్డు వాలంటీర్ల జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపు నిచ్చారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని 11 మండలాల పరిధిలో ఉన్న వాలంటీర్లు అందరూ 14వ తేదీ గురువారం రంపచోడవరంలో జరిగే గ్రామ వాలంటీర్ల జిల్లా సదస్సు లో పాల్గొని ఈ సదస్సు ను జయప్రదం చెయ్యాలని సీఐటీయూ రంపచోడవరం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు ఎం.వాణిశ్రీ విజ్ఞప్తి చేశారు.

## కుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు

**- పిఠాపురం జనసేన నాయకులు**



**పిఠాపురర్, మేజర్ న్యూస్ :** కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్‌గా నియమితులైన కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల.రామస్వామి (బాబు) ను పిఠాపురం జనసేన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది అన్నారు. చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన నాయకులు సురవరపు సురేష్ ,చల్లా లక్ష్మి, జోగ వెంకటరమణ, మార్నీడి రంగబాబు, డా.బి.ఎన్.రాజ్, మహేంద్రాడ వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మేళం రామకృష్ణ (టైల్స్ బాబి), జనపురెడ్డి రాంబాబు, బొజ్జ రాంప్రసాద్, రవి, గంగాధర్, సునీల్, ఆదాము తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ధాన్యం రైతులపై అధిక పన్నులు, ఆంక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎత్తి వేయడం అన్నదాతలకు ఒక వరం



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** ధాన్యం రైతులపై అధిక పన్నులు ఆంక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎత్తి వేయడం అన్నదాతలకు ఒక వరమని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి కె.వి.కె రంగారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులు ధాన్యం అమ్మకలలో అనేక కష్టాలు పడ్డారన్నారు. గత ప్రభుత్వంలో వారు కేటాయించిన రైస్ మిల్లు లకే ధాన్యాన్ని తోలమనడంతో చాలా ఇబ్బందులు పడేవారు అన్నారు. మిల్లులకు వెళన తర్వాత ధాన్యంలో తేమ శాతంనీ ఎక్కువ చూపించి లారికి 5000 వేల నుండి 15 వేల రూపాయల వరకు రైతుల వద్ద నుండి వసూలు చేసేవారన్నారు. వాటిపై ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యాన్ని సరఫరా చేసుకోవచ్చని దాని వలన రైతుకు రవాణా భారం, ఎగుమతి ఖర్చులు తగ్గాయి అన్నారు.ప్రభుత్వ నిర్ణయంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని పోటీగా కొంటున్నారన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు గత ప్రభుత్వంలో డబ్బులు జమ కావడానికి నెల నుండి మూడు నెలలు పట్టేది అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం 48 గంటలలో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తుందని అలాగే సంచులు కొరత లేకుండా చూస్తుందన్నారు.

## సూపర్ సిక్స్ ప్రస్తావన ఎత్తకపోవడం చాలా హాస్యాస్పదం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే.విశ్వేశ్వర్ రెడ్డి**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథకాల ప్రస్తావన ఎత్తకపోవడం చాలా హాస్యాస్పదకంగా ఉందని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫసి ఉల్లా బేగ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.కే. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఎన్నికల ముందు ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే యువచనలో కూటమి ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలపై సంవత్సరానికి 17 వేల కోట్ల విద్యుత్ భారాన్ని వేశారని, గత ప్రభుత్వంలో 16 మెడికల్ కాలేజీలు తీసుకురాగా ఆ మెడికల్ కాలేజీల డెవలప్మెంట్‌కి ఒక్కరూపాయి కూడా వెచ్చించకపోవడం చాలా బాధాకరమనిఅన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి చూస్తుంటే చాలా అధ్వానంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంటున్న ఈ ప్రభుత్వం అమరావతికి కేవలం 3 వేల కోట్లు బడ్జెట్ పెట్టడం చాలా హాస్యాస్పదకంగా ఉందని అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సతీమణి భారతి పిఏ వర్రా రాఘవరెడ్డి నీ అరెస్టు చేయడం సరైనదని, విజయమ్మను,షర్మిలను, సునీతాను అసభ్యకరమైన పదజాలాలతో సోషల్ మీడియాలో వేధించారని అన్నారు. నారా లోకేష్ రెడ్డ బుక్ విజయవాడ వరదల్లో కొట్టుకుపోయిందని, దానివల్ల ఎవరికీ ఉపయోగం లేదని టీకే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, ఏఐసీసీ సభ్యురాలు అమర్ జహాబేగ్, తూర్పుగోదావరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం.శారద, అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. వడియార్, మాజీ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఉల్లా బేగ్, కొవ్వూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కె.బుజ్జిబాబు, కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర కృష్ణ, జొన్నకూటి రవికుమార్, ఐ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మాగంటి బాబుకు ప్రసాదాలు అందజేత




**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) ను టిడిపి సీనియర్ నాయకులు కలిసి పరామర్శించి ప్రసాదాలు అందజేశారు. ముదినేపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు,శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు కొత్తూరు సీత రామచంద్ర విఠల్ (చిట్టిబాబు) సింగరాయ పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయంలో మాగంటి బాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను ఏలూరులోని బాబు నివాసంలో కలిసి ఆయన్ని పరామర్శించి అందజేశారు.

## కొత్తపల్లికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయకర్,కొవ్వలి అభిమానులు





**నర్సాపురం,మేజర్ న్యూస్:** కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడును ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు కొత్తపల్లికి శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, బందెల రవీంద్ర, బర్రె మురళి, నందా రామకృష్ణ, మౌలాలితదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ప్రత్యేక పారిశ్ధ్య కార్యక్రమం



నరసాపురం,మేజర్ న్యూస్: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా మున్సిపల్ కమిషన ర్ ఎం అంజయ్య ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. మంగళ వారంకాలువల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్బిన్లలోనే వేయాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్,సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మార్టేరు శాఖా గ్రంథాలయం నందు ఈ నెల 14 వ తేది నుండి 20 తేది వరకు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించ బడును అని గ్రంథాలయ అధికారి. పి.టి. యస్. కుమార్ అన్నారు, ఈ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశంలో పోటీలు నిర్వహించ బడును.

ఈ పోటీలు అనగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు, క్విజ్ పోటీలు జరుపబడును అని గ్రంథాలయ అధికారి, మానవత స్వచ్ఛంద సంస్థ, అభివృద్ధి కమిటీ, రీడర్స్ ఫోరం వారు తెలియ జేసిన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే.ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొవాలని అన్నారు.

## వాయిదా పడిన జిల్లా నీటి పారుదల మండలి సమావేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఈనెల13వ తేదీ నిర్వహించదలిచిన ఏలూరు జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ సిహెచ్. దేవప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించే తేదీ ఖరారు చేసిన పిదప తెలియచేయడం జరుగుతుందన్నారు.